## క్లుప్తంగా

### నేడు కాట్రేనిపాడులో జగనన్న సురక్ష వైద్య శిబిరం

ముసునూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఆరోగ్య శిబిరాలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ, నోడల్ అధికారి సీహెచ్ పద్మావతిదేవి, వైద్యాధికారి షకీనా ఇవాంజిలిన్ కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ కాట్రేనిపాడు సచివాలయం-2 పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో ముసునూరు, రమణక్కపేట పీహెచ్‌సీల వైద్యాధికారులు కరీ ముల్లా, అవినాష్, షకీనా ఇవాంజిలిన్, భవాని వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

### విజయవాడ వెళ్లి పెన్షన్ అందజేత



చాట్రాయి: సూరంపాలెం గ్రామానికి చెందిన మేడా వెంకటేశ్వరరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ జె.కాంతారావు మంగళవారం విజయవాడ వెళ్లి లబ్ధిదారుడుకి పెన్షన్ సొమ్ము అందజేశాడు. వలంటీర్ కాంతారావు సేవలను గ్రామస్తులు అభినందించారు.

### బొమ్మల కళాకారులకు టూల్స్ పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కేంద్ర హస్తకళల కమిషనర్ కార్యాలయం నుంచి మంజూరైన మెరుగైన టూల్ కిట్లను న్యూఢిల్లీకి చెందిన జాతీయ డిజైన్ సెంటర్ ప్రతినిధులు టాయ్స్ కమ్యూనిటీ భవనంలో మంగళవారం కొండపల్లి బొమ్మల కళాకారులకు పంపిణీ చేశారు.



# చిరు వ్యాపారులకు చేదోడు

- నూజివీడులో 2,419 మందికి రూ.2.47కోట్ల సాయం
- జగనన్న తోడు పథకంతో తొలగిన వడ్డీ వ్యాపారుల బెడద
- హర్షం వ్యక్తం చేస్తున్న చిరు వ్యాపారులు



నూజివీడులో తోపుడు బండిపై మామిడి కాయల వ్యాపారం చేస్తున్న మహిళ

నూజివీడు: చిరు వ్యాపారుల జీవితాల్లో జగనన్న తోడు పథకం వెలుగులు నింపుతోంది. ఒకరిపై ఆధార పడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, అధిక వడ్డీల బారిన పడకుండా చిరు వ్యాపారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే జగనన్న తోడు. రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాన్ని అందించి వారి ఆర్థిక ఇబ్బందులను తొలగించడమే ఈ పథకం లక్ష్యం. గతంలో చిరు వ్యాపారులు వెయ్యి రూపాయలు కావాలంటే ఉదయం రూ.900 తీసుకుని సాయంత్రానికి రూ.వెయ్యి రూపాయలు వడ్డీ వ్యాపారులకు చెల్లించేవారు. ఇలా రూ.9వేలు అప్పు తీసుకొని రోజుకు వంద రూపాయలు చొప్పున 100 రోజుల్లో రోజుకు రూ.100 చొప్పున తిరిగి చెల్లించాల్సి వచ్చేది. అధిక వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న తోడు పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

**చిరు వ్యాపారులందరికీ మేలు**

పట్టణాలు, నగరాల్లోని ఫుట్‌పాత్‌లు, వీధుల్లో తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు, వస్తువులు, ఆహార పదార్థాలను విక్రయించుకునే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించే వారు, గంపలు, బుట్టల్లో ప్లాస్టిక్ వస్తువులు, మామిడి కాయలు, చేపలు అమ్ముకునేవారు, ఆటోలు, సైకిళ్లపై ఇంటింటికీ వెళ్లి వస్తువులు విక్రయించే వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది. వీరికి ఈ పథకంలో రూ.10వేలు అప్పుగా ఇచ్చి, తీసుకున్న అప్పును పది వాయిదాల్లో నెలకు వెయ్యి రూపాయల చొప్పున బ్యాంకులకు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకాన్ని వీధి వ్యాపారులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకున్నారు. సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి మరల వెయ్యి రూపాయలు పెంచి రుణాన్ని అందజేస్తారు. నూజివీడులో ఇప్పటివరకు 2,419 మందికి జగనన్న తోడు కింద రూ.2,47,45,000 ప్రభుత్వం వీధి వ్యాపారులకు అందజేసింది. వీటిలో రూ.10వేలు చొప్పున 1,924 మందికి, రూ.11వేలు చొప్పున 375 మందికి, రూ.12వేలు చొప్పున 115మందికి జగనన్న తోడు రుణాలను మంజూరు చేశారు. దీంతో వీరంతా ఈ నగదును తమ వ్యాపారాభివృద్ధికి ఉపయోగించుకున్నారు.

**ఎంతో ఉపయోగపడ్డాయి**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న తోడు పథకంలో రూ.10వేలు తీసుకుని బండిపై నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ అభివృద్ధికి ఉపయోగించుకున్నా. ప్రభుత్వం వడ్డీలేని రుణం ఇవ్వడంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సిన పనిలేకుండా పోయింది.

– పగడాల బసవయ్య, నూజివీడు

### ముస్తాబవుతున్న శివాలయాలు



చాట్రాయిలో ముస్తాబైన శివాలయం

చాట్రాయి: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు ముస్తాబవుతున్నాయి. చాట్రాయి గ్రామంలోని 400 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. పండుగ రోజున మండలంలోని చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోనున్నారు. భక్తులు మాతృమూర్తులకు పిండ ప్రదానాలు చేయడానికి స్నానమాచరించడానికి ఆలయం ఎదురుగా ఉన్న పెద్ద చెరువులో పుష్కలంగా నీరు ఉంది. గుడిపాడులోని శివాలయం, తుమ్మగూడెం గ్రామాల్లోని శివాలయాలను ఉత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు.

### అసభ్యంగా ప్రవర్తించాడని వైద్యుడిపై ఫిర్యాదు

విస్సన్నపేట: తన సోదరికి ఆపరేషన్ నిమిత్తం తోడుగా ఆస్పత్రికి వచ్చిన తనతో వైద్యుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని ఓ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదుచేశారు. మండలంలోని తాతకుంట్ల గ్రామానికి చెందిన ఒక మహిళకు ఆపరేషన్ నిమిత్తం విస్సన్నపేట లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చగా, ఆదివారం ఆపరేషన్ చేశారు. సోమవారం రాత్రి పేషంట్‌కు తోడుగా ఉన్న మహిళను డాక్టర్ సీతారామ్ పిలిచి అసభ్యంగా ప్రవర్తించాడని పేషెంట్ అటెండెంట్‌గా వచ్చిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. వైద్యుడు తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లిలో డెప్యూటీ డీఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.

### దాడులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

ముసునూరు: దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైనట్లు ఎస్‌ఐ పి.వాసు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండలంలోని రమణక్కపేటకు చెందిన ఉప్పే శ్రీనివాసరావు పంచాయతీ స్థలం ఆక్రమించి, ఇల్లు నిర్మిస్తున్నాడంటూ అదే గ్రామానికి చెందిన ఉప్పే శివనాగాంజనేయులు(బాబి) గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం సాయంత్రం ఇంటి స్థల వివాదంపై గ్రామ కార్యదర్శి, మరో అధికారితో కలిసి విచారణకు వెళ్లారు. దీనిపై శ్రీనివాసరావు వివరణ ఇస్తూ ఉండగా ఫిర్యాదు చేసిన ఉప్పే బాబిని కార్యదర్శి అక్కడికి పిలిపించారు. అతను రావడంతోనే శ్రీనివాసరావుపై గొడవకు దిగి, కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో, తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడు శ్రీనివాసరావును అతని కుటుంబ సభ్యులు 108 వాహనంలో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడని, మంగళవారం ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## కొలుసు విమర్శలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది

**పార్థసారథిపై ధ్వజమెత్తిన వైఎస్సార్ సీపీ నాయకులు**



నూజివీడు ఎమ్మెల్యే కార్యాలయంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

నూజివీడు: టీడీపీ నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి కొలుసు పార్థసారధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం, టిడ్కో గృహాలపై మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు విమర్శించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ మీర్ అంజాద్ ఆలీ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ టిడ్కో గృహాల విషయంలో చంద్రబాబు గతంలో భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. బిల్డర్లు అడుగు రూ.1,300 చొప్పున భవనాలను నిర్మిస్తుంటే చంద్రబాబు అడుగుకు రూ.2,000 ఎల్‌అండ్‌టీకి కట్టబెట్టారన్నారు. పేద ప్రజలందరినీ టిడ్కో గృహాల పేరుతో అప్పుల పాలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎల్‌అండ్‌టీకి చంద్రబాబు ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా రూ.3,500 కోట్లు పెండింగ్ పెట్టారన్నారు. చంద్రబాబు అవినీతి కారణంగానే టిడ్కో గృహాల నిర్మాణం నిలిచిపోయిందన్నారు. కొలుసు పార్థసారధి బాగోతం పెనమలూరు నియోజవర్గ ప్రజలకు తెలుసన్నారు. పెనమలూరు నియోజకవర్గంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో నియమించిన సిబ్బంది ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.3 లక్షలు వసూలు చేశారని, లెటర్‌హెడ్‌లను సైతం రూ.30 వేలకు అమ్ముకునే చరిత్ర కలిగిన పార్థసారధి నీతులు చెప్పడం సిగ్గుచేటన్నారు. రాబోయే రోజుల్లో పెనమలూరులో పార్థసారధి కారణంగా బాధలు పడ్డ వారంతా నూజివీడు వచ్చి ప్రెస్‌మీట్ పెడతారన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 40మంది గైర్హాజరు



నూజివీడులోని ప్రభుత్వ కళాశాల పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

నూజివీడు: ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో భాగంగా మంగళవారం ఇంగ్లిషు పరీక్ష నిర్వహించగా 40 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పట్టణంలోని మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ శారద జూనియర్ కళాశాల, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల, శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవగా, 8.30 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు. ఈ పరీక్షకు పట్టణంలోని ఐదు కేంద్రాలలో కలిపి 1,380 మంది విద్యార్థులకుగాను 1,340 మంది హాజరు కాగా, 40 మంది గైర్హాజరయ్యారు. మడుపల్లి తాతయ్య జూనియర్ కళాశాలలో 352 మందికి 343 మంది పరీక్షకు హాజరయ్యారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో 250 మందికి 241మంది, శ్రీ శారద జూనియర్ కళాశాలలో 278 మందికి 270 మంది, శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాలలో 280 మందికి 272 మంది, శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 220 మందికి 214 మంది పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించినట్లు తహసీల్దారు ఏవీ శాస్త్రి తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లుగా దుర్గాప్రసాద్, టి.విజయ, ఉమాదేవి, సీహెచ్ జాన్, చంద్రశేఖర వర్మ వ్యవహరించారు.

### ముందస్తు మహిళా దినోత్సవం

ఆగిరిపల్లి: మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయం సాధించాలని ఐసీడీఎస్ సీడీపీఓ మురాణి అన్నారు. మంగళవారం ఆగిరిపల్లిలో వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీఓ మురాణి మాట్లాడుతూ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని చెప్పారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అన్నారు. మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీడీపీఓ మురాణి, సూపర్‌వైజర్‌ను సత్కరించారు. ఏపీఎం బోలగాని రామకృష్ణ, మండల మహిళా సమైక్య కార్యదర్శి సమ్మక్క, కోశాధికారి ఖాజాబీ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

### తోటపల్లి బాలరావమ్మ తల్లి ఆలయ హుండీ కానుకల లెక్కింపు

ఆగిరిపల్లి: తోటపల్లిలోని దుగ్గిరాల బాలరావమ్మ ఆలయంలోని కానుకలను దేవదాయశాఖ అధికారులు మంగళవారం లెక్కించారు. దుగ్గిరాల బాలరావమ్మ తల్లి తిరునాళ్లకు మూడు రోజులు హుండీల ద్వారా రూ.2,85,628 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమాన్ని గన్నవరం గ్రూప్ ఆలయాల కార్యనిర్వహణ అధికారి సుధాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. హుండీ లెక్కింపులో ఆలయ చైర్మన్ వీరంకి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు బెజవాడ రాంబాబు, సభ్యులు కోటేశ్వరరావు, శరత్, పిచ్చియ్య, కొండలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### రూ.1.10 కోట్లతో వెల్వడం తిరునాళ్లకు కొత్త హంగులు



**వెల్వడం(మైలవరం):** వెల్వడం గ్రామంలో ఉన్న శ్రీబాలకోటేశ్వరస్వామి తిరునాళ్ల(శివ రాత్రి మహోత్సవం)కు వెల్వడం నుంచి ఆల యానికి వెళ్లే ప్రధాన రహదారితో పాటు పరి సరాలు కొత్త హంగులు సంతరించుకున్నాయి. వెల్వడంకు చెందిన ప్రవాసాంధ్రులు ఆలయా నికి వెళ్లే మట్టి రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేశారు. ఈ రోడ్డును మంగళవారం డాక్టర్ లకి రెడ్డి హనిమిరెడ్డి, లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, కె.కో టారెడ్డి ప్రారంభించారు.

### నేడు వైఎస్సార్‌సీపీ కార్యాలయాలు ప్రారంభం

**తిరువూరు:** తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు పార్టీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు తెలిపారు. తిరువూరు అయ్యప్ప దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి, ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీ లకుడు గౌతమ్‌రెడ్డి విచ్చేస్తారని తెలియజేశారు.

**మైలవరంలో...**

**మైలవరం:** మైలవరంలో వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయ భవనాన్ని బుధవారం సాయం త్రం 6 గంటలకు ప్రారంభించనున్నట్లు పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం 3 గంటలకు ఇబ్రహీం పట్నం రింగ్‌సెంటర్ నుంచి నూజివీడు రోడ్డు లో యూనియన్ బ్యాంక్ పక్కన పార్టీ కార్యా లయం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు.



# పేదల సొంతింటి కల సాకారం

- ఇళ్లు ఇవ్వకుండా చంద్రబాబు మోసం
- స్థలాలు, ఇళ్లు ఇచ్చి ఆదుకున్న సీఎం జగన్
- ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కేశినేని నాని

**ఇబ్రహీంపట్నం:** నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథ కంలో భాగంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలతో పేదల సొంతింటి కల సాకారమైందని ఎంపీ కేశినేని నాని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేటాయించిన ఇళ్ల స్థలాల్లో నిర్మించిన గృహాలకు రిజి స్ట్రేషన్ చేసిన పట్టాలను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఎంపీ కేశినేని నానితో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఎంపీ నాని మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇదే ప్రాంతంలో మాజీ మంత్రి దేవినేని ఉమా ఇచ్చిన పట్టాలకు నేటికీ స్థలాలు లేవన్నారు. వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ మైలవ రంలో ఇప్పటి వరకు పేదలు అధికారానికి దూరంగా ఉన్నారని, ఈసారి అధికారం పేదలకు చేర్చాలనే ఉద్దే శంతోనే సీఎం జగన్ తనను ఇక్కడ ఇన్‌చార్జిగా నియ మించారని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ రాజు, వైఎ స్సార్ సీపీ ముఖ్య నాయకులు జోగి రాము, మేడపాటి నాగిరెడ్డి, బొంత సాంబశివరావు, కోసూరు వెంకటేష్, లంకే అంకమోహనరావు తదితరులు పాల్గొన్నారు.



జి.కొండూరులో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేస్తున్న కేశినేని నాని, తిరుపతిరావు

**చంద్రబాబు మోసం చేస్తే జగన్ న్యాయం చేశాడు**

**జి.కొండూరు:** చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీ లతో ప్రజలను మోసం చేస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా మిన్నగా జగన్‌మో హన్‌రెడ్డి ప్రజలకు న్యాయం చేశారని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. స్థానిక కమ్యూనిటీ హాలులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాల పంపిణీకి ముఖ్య అతిథిగా మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావుతో కలిసి ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మహిళలకు అందుతున్న పథకా లపై ఆరా తీశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్రానికి వెన్నెముక వలంటీర్లు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీరు వ్యవస్థ రాష్ట్రానికి వెన్నెముకలా మారిందని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. జి.కొండూరులో వలంటీర్లకు వందనం కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావుతో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**పేదల మోములో చిరునవ్వే జగన్ లక్ష్యం**

**మైలవరం:** రాష్ట్రంలో పేదవారి మోములో చిరు నవ్వులు చూడటమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) తెలిపారు. మైలవరం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మంగళ వారం మండలానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు, ప్రవా సాంధ్రుడు లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సోషల్ మీడియా వారియర్స్, వలం టీర్‌లు పాల్గొన్నారు.

**రెడ్డిగూడెంలో 598 మందికి పట్టాలు పంపిణీ**

**రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని), వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతి రావు 598 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైలవరం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, మండల పార్టీ కన్వీనర్ బలగాని తిరుపతిరావు, రైతు ఉత్పత్తిదారుల సలహా మండలి చైర్మన్ ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కు మార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ గాలిబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎ.కొండూరులో ...**

**ఎ.కొండూరు:** మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామ సచివాలయంలో మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి లబ్ధిదారులకు ఇంటి స్థలం హక్కు పత్రాలను అందజేశారు. కార్యక్రమం లో గోపాలపురం సర్పంచ్ కోలా శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు కె.నాగేశ్వరరావు, ఎం.రవికు మార్, బి.శ్రీనివాసరావు, ఎస్.రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ విద్యార్థులకు టింకరింగ్‌లో శిక్షణ

**రెడ్డిగూడెం:** మండలంలోని మద్దులపర్వ మోడల్ స్కూల్ విద్యార్థులకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో మెంటరింగ్ షిప్ ప్రోగామ్‌ను ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ఎ.వీరరాజు మంగళవారం తెలిపారు. యువతలో ఉత్సుకత, సృజనాత్మకత, ఊహాశక్తిని పెంపొందించడం, కాంపిటేషన్ థింకింగ్ ఫిజికల్ కంప్యూటింగ్ మొదలైన నైపుణ్యాలు పెంపొందిం చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఇం దులో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు లకి రెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులతో శిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.వీరరాజు, యూని సెఫ్ కన్సల్టెంట్ టి.సుదర్శన్, రిసోర్స్ పర్సన్ పి.వెం కటేష్, హేమ అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌చార్జి పద్మ జున్నైన్, కె.రామాంజనేయులు పాల్గొన్నారు.

### కుట్టుమిషన్ల పంపిణీ

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం):** కేతనకొండలో గ్రేస్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పొందిన వారికి మంగళవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అమెరికా నుంచి వచ్చిన లిండ్సే మాట్లా డుతూ మహిళలు కుట్టు శిక్షణ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. షాబూఖారీ మసీదు పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్ రజా, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ బందెల దయానంద్, సంస్థ డైరెక్టర్ మోగులూరి ఎలీషా,సర్పంచి నళిని పాల్గొన్నారు.

- **నాట్యంలో జెడ్పీ బాలిక శ్రావ్య ప్రతిభ**

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కూచిపూడి నాట్యంలో కొండపల్లి జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యా ర్థిని సంపనాల శ్రావ్య ఉత్తమ ప్రతిభ చాటారు. విజ యవాడలో ఈనెల 2న జరిగిన వాగ్దేవి కూచిపూడి నృత్యాంజలి పోటీల్లో నాట్యదీపిక బిరుదుతో పాటు ప్రశంసాపత్రాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాధేశ్యామ్ చేతుల మీదుగా అందుకున్నట్లు పాఠశాల హెచ్‌ఎం పద్మలత తెలిపారు.

- **నిమ్రా ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్**

**జూపూడి(ఇబ్రహీంపట్నం):** నిమ్రా ఫార్మసీ కళాశా లలో మంగళవారం క్యాంపస్ డ్రైవ్ జరిగింది. ఔషధ తయారీ సంస్థ ఎలంబిక్, హోల్‌సేల్, రిటైల్ విక్రయ సంస్థ మెడ్‌ప్లస్ ప్రతినిధులు పార్థసాహో, రంజిత్‌కుమార్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 120మంది ఇంటర్వ్యూకు హాజరు కాగా వారిలో ప్రతిభ చూపిన 40 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ టి.నారాయణమూ ర్తి, ప్రిన్సిపాల్ జనార్దన్, డిప్యూటీ డైరెక్టర్ సయ్యద్ గులాం గౌస్ అభినందించారు.

- **టీ షర్టుల వితరణ**

**మైలవరం:** మైలవరం ఫిట్ జోన్ జిమ్ పవర్ లిఫ్టిం గ్ క్రీడాకారులు 25 మందికి మంగళవారం దాత బత్తుల శ్రీకాంత్ టీషర్టులు వితరణగా అందజే శారు. కార్యక్రమంలో జిమ్ కోచ్ బుడిపుటి వెంక ట్రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

- **తాళపత్ర గ్రంథ అభ్యసన విద్యార్థులకు పతకాల ప్రదానం**

**మైలవరం:** మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యం లో తాళపత్ర గ్రంథ రహస్యాలు అంశంపై 45 రోజుల అభ్యసన కార్యక్రమం ముగింపు సభ మం గళవారం జరిగింది. సభకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి అధ్యక్షత వహించారు. ఆత్మీయ అతిథి కళాశాల దాత, ప్రవాసాంధ్రుడు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రసంగిస్తూ పాత పద్ధతులకు ఆధునిక నైపుణ్యం జోడించి మానవుడు మరింత మెరుగైన జీవితం గడుపుతున్నాడని తెలిపారు. విశిష్ట అతిథి తెలం గాణ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రాచీన పద్ధతులపై పరిశోధించి అనేక విషయాలు సమాజానికి తెలియ జేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ రంగారావు, కోర్సు సమన్వయ కర్త డాక్టర్ మెండా దేవానందకుమార్, డాక్టర్ జె.రాముడు తది తరులు పాల్గొన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

- **అసభ్యంగా ప్రవర్తించాడని వైద్యుడిపై ఫిర్యాదు**

**విస్సన్నపేట:** తన సోదరికి ఆపరేషన్ నిమిత్తం తోడుగా ఆస్పత్రికి వచ్చిన తనతో వైద్యుడు అసభ్య కరంగా ప్రవర్తించాడని ఓ మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదుచేశారు.మండలం లోని తాతకుంట్ల గ్రామానికి చెందిన ఒక మహిళకు ఆపరేషన్ నిమిత్తం విస్సన్నపేట లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చగా, ఆదివారం ఆపరేషన్ చేశారు. సోమవారం రాత్రి పేషంట్‌కు తోడుగా ఉన్న మహి ళను డాక్టర్ సీతారామ్ పిలిచి అసభ్యంగా ప్రవర్తిం చాడని పేషెంట్ అటెండెంట్‌గా వచ్చిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. వైద్యుడు తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లిలో డెప్యూటీ డీఎంహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.

## సంక్షిప్తంగా...

- **ఆర్థిక సహాయం అందజేత**



**ఎ.కొండూరు:** మండలంలోని గొల్లమందల తండాకు చెందిన బాణావత్ నాగ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలిసి ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు చెన్నా రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహాయం అందించారు. వైద్యం చేయిం చుకుంటున్న నాగ్యకు, భర్త మణికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు.

- **చేతిరాత పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ**

**తిరువూరు:** రాష్ట్ర స్థాయిలో నారాయణ విద్యాసం స్థలు నిర్వహించిన చేతిరాత పోటీల్లో తిరువూరు బ్రాంచి విద్యార్థిని దీప్తిలోచన రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటరత్నం తెలిపారు. తమ పాఠశాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినుల్లో రుష్మిత, ఉత్తీష్ఠ, ప్రణీత కూడా మెరిట్ బహుమతులు పొందినట్లు తెలి పారు. విజేతలను ఏజీఎం హరీష్, ఆర్ఐ గురుప్ర సాద్, డీన్ వెంకటదాసు, వైస్ ప్రిన్సిపాల్ దీక్షిత అభి నందించారు.

- **ప్రశాంతంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు**

**తిరువూరు:** ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు మంగళవారం తిరువూరులోని నాలుగు కేంద్రాల్లో జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 272 మందికి 261 మంది విద్యార్థులు హాజరవగా, ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల కళా శాల పరీక్ష కేంద్రంలో 198 మందికి 189, నాగార్జున జూనియర్ కళాశాలలో 178 మందికి 174 మంది, శ్రీనిధి కాలేజీలో 204కు 204 మంది విద్యార్థులు ఇంగ్లిష్–2 పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 852 మంది విద్యార్థుల్లో 24 మంది గైర్హాజరయ్యారు.

- **చీమలపాడులో పోలీస్ బలగాల కవాతు**

**ఎ.కొండూరు:** త్వరలో జరగనున్న ఎన్నికల నేప థ్యంలో విజయవాడ సీపీ ఆదేశాల మేరకు మండ లంలోని చీమలపాడు గ్రామంలో ప్రధాన రహదా రుల్లో మంగళవారం పోలీసులు, పారా మిలటరీ బలగాలు కవాతు నిర్వహించారు. రాబోయే ఎన్ని కలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని ప్రజలకు భరోసా కలిగించే విధంగా కేంద్ర బలగా లతో స్థానిక పోలీసులు కలిసి కవాతు నిర్వహిం చారు.

- **బొమ్మల కళాకారులకు టూల్స్ పంపిణీ**

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కేంద్ర హస్తకళల కమిషనర్ కార్యాలయం నుంచి మంజూరైన మెరు గైన టూల్ కిట్లను న్యూఢిల్లీకి చెందిన జాతీయ డిజైన్ సెంటర్ ప్రతినిధులు టాయ్స్ కమ్యూనిటీ భవనంలో మంగళవారం కొండపల్లి బొమ్మల కళా కారులకు పంపిణీ చేశారు. కేంద్ర హస్తకళల శాఖ ప్రమోషన్ అధికారి సువర్చల మాట్లాడుతూ కొండ పల్లి చెక్క బొమ్మల కళాకారులు సమాజానికి మెరు గైన బొమ్మలు అందించాలనే లక్ష్యంతో హస్తకళల కమిషనర్ వారి కార్యాలయం ద్వారా 147మందికి టూల్‌కిట్లు అందజేశామన్నారు. టూల్‌కిట్లుతో ఆక ర్షణీయమైన బొమ్మలు తయారు చేయాలని కోరారు.

- **మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి**

**ఇబ్రహీంపట్నం:** మహిళలు సామాజిక ఆర్థికంగా ఎదగాలని ఏపీ జెన్‌కో డైరెక్టర్ (థర్మల్) డీఎస్‌జీఎస్ శ్రీనివాస బాబ్జి సతీమణి రత్నకుమారి అన్నారు. మదర్‌థెరిస్సా ఫౌండేషన్, మహిళా సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో మార్చి 8న జరగనున్న అంతర్జా తీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సీ కాలనీ ఆడిటోరియంలో మంగళవారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. మహిళా సాధి కారత కోసం ప్రభుత్వాల కృషిని మహిళలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. మహిళలు సాంస్కృ తిక కార్యక్రమాలతో అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షు రాలు, సీఈ సతీమణి హేమలత గౌతమ్, ఉమెన్స్ కమిటీ కన్వీనర్ సునీతా డేవిడ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

- **ఎన్ఎంయూ నేత రామ్మోహనరావుకు నివాళి**

**ఇబ్రహీంపట్నం:** ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూని యన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామ్మోహనరావు 19వ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఆర్టీసీ బస్సు డిపో ఆవరణలో మంగళవారం జరిగింది. ఆర్టీసీ సీసీఎస్ ఎంసీ బోర్డు సభ్యులు ఎన్.అనంతరాములు రామ్మో హనరావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. యూనియన్ ఎదుగుదలకు, ఉద్యోగులు, కార్మికుల శ్రేయస్సుకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. యూనియన్ డిపో కోశా ధికారి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు మోహన్, సం యుక్త కార్యదర్శి శేఖర్, గ్యారేజీ అధ్యక్షుడు శివశం కర్ తదితరులు పాల్గొన్నారు.